

నేడు జిల్లా స్థాయి సైన్స్ సెమినార్

కామారెడ్డి టౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌ను శనివారం ఉదయం 10 గంటలకు దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు డీఈవో రాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులుగా నియామకం పొందిన ప్రతీ సైన్స్ ఉపాధ్యాయులు అవగాహన కోసం తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. మిగిలిన వివరాలకు జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డిని సంప్రదించాలని తెలిపారు.

కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్



కామారెడ్డి ఆర్టీసీలో..
అధికారుల ఇష్టారాజ్యం!

- ఇద్దరు అధికారులు కార్మికులను వేధిస్తున్నారంటూ ఆరోపణలు
- కార్మికుల నుంచి మామూళ్ల వసూళ్లు
- పదోన్నతి పొందిన వారు ఏదైనా బహుమతి ఇవ్వాల్సిందే..
- ఫోన్ పే, గూగుల్‌పే డబ్బులు పంపితేనే సెలవు మంజూరు
- లేదంటే పనిష్మెంట్ కింద డబుల్ డ్యూటీ వేస్తున్న సదరు అధికారులు
- చెప్పింది చేయకుంటే సస్పెండ్ చేస్తామంటూ బెదిరింపులు
- సంస్థ కార్మికులపై కస్సుబుస్సుమంటూ, దుర్భాషలాడుతున్న వైనం
- మనోవేదనకు గురవుతున్న డ్రైవర్లు, కండక్టర్లు
- ఇద్దరు అధికారులపై ఆర్టీసీ ఎండీ సజ్జనర్‌కు ఫిర్యాదు చేసిన ఓ కార్మికుడు
- సదరు అధికారిపై విచారణ చేపట్టిన ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు

కామారెడ్డి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి ఆర్టీసీ డిపోలోని ఇద్దరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కండక్టర్‌లు, డ్రైవర్లపై, డిపో సిబ్బందిపై వేధింపులకు పాల్పడుతున్నారంటూ సంస్థలోని కార్మికులు ఆరోపిస్తున్నారు. సదరు అధికారులపై ఇటీవల ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్‌కు గత ంలోనే కామారెడ్డి జేఏసీ నాయకులతో పాటు ఇటీవల ఓ కార్మికుడు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆర్టీసీ జోనల్ పరిధిలోని విజిలెన్స్ అధికారులు కామారెడ్డి డిపోలో సదరు అధికారుల వేధింపులపై కార్మికులను విచారించినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం కటినమైనప్పటికీ 9 నెలలుగా కండక్టర్‌లు, డ్రైవర్లు శక్తికిమించి శ్రమకు ఓర్చి పని చేస్తున్నారు. ఇంతగా పని చేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్రస్థాయి అధికారులు అభినందిస్తున్నప్పటికీ కిందిస్థాయి డిపో అధికారులు వేధింపులకు పాల్పడుతుండడం కార్మికులను మనోవేదనకు గురి చేస్తోంది. కామారెడ్డి డిపోలోని ఓ అధికారి కిందిస్థాయి మరో అధికారితో కలిసి కార్మికుల నుంచి బలవంతపు వసూళ్లు చేయడమే కాకుండా చెప్పిన పని చేయని వారిని సస్పెండ్ చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్మికులు వాపోతున్నారు. సంస్థను లాభాల్లోకి తీసుకువచ్చేందుకు కార్మికులు శ్రమిస్తుంటే కామారెడ్డి ఆర్టీసీ డిపోలోని సదరు అధికారులు బెదిరింపులకు పాల్పడడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

కార్మికుల నుంచి బలవంతపు వసూళ్లు

కామారెడ్డి ఆర్టీసీ డిపో పరిధిలో కండక్టర్‌లు, డ్రైవర్లే కాకుండా ఇతర సిబ్బంది చేత సదరు అధికారులు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆర్టీసీ సంస్థ పేరు చెప్పి, డిపో పరిధిలో పలు పనులు చేయాలంటూ వాటికి విరాళాలు ఇవ్వాలంటూ కార్మికుల నుంచి సదరు అధికారులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. డిపో పరిధిలో ఎవరైన పదోన్నతి పొందిన, పదవి విరమణ పొందిన రూ.5వేల నుంచి 10వేల వరకు సదరు అధికారులకు ముట్టజెప్పాల్సిందే. డిపో స్థాయి అధికారి కిందిస్థాయి అధికారి చేత వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. డిపో పరిధిలో ఓ కార్మికుడు పదోన్నతి పొందితే ఆర్డర్ కాపీ జారీ చేసేందుకు సదరు కార్మికుడి నుంచి రూ.10 వేలు డిమాండ్ చేసినట్లు తెలిసింది. మరో కార్మికుడికి ఏడీసీగా పదోన్నతి వస్తే సదరు కార్మికునికి ఆఫీస్‌లో ప్రొజెక్టర్ కెమెరా ఏర్పాటు చేయాలని అందుకు రూ.18 వేలు విరాళంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డబ్బులను కిందిస్థాయి అధికారి ఫోన్‌పే, గూగుల్‌పేకు జమ చేయించింది. అదేవిధంగా డిపో పరిధిలో ఓ డ్రైవర్ మరో కండక్టర్ పదవి విరమణ పొందితే వారి వద్ద నుంచి రూ.5 వేల చొప్పున వసూళ్లు చేశారు. ఇలా కామారెడ్డి ఆర్టీసీ డిపో పరిధిలో పదుల సంఖ్యలోనే కార్మికుల నుంచి ప్రతీ పని నిమిత్తం సదరు అధికారులు డబ్బులు వసూళ్లు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి.

సెలవు మంజూరు చేయాలంటే ముడుపులు ఇవ్వాల్సిందే..

ఆర్టీసీ సంస్థలో పనిచేసే కండక్టర్‌లు, డ్రైవర్‌లు, ఇతర సిబ్బంది తమ పని ఒత్తిడి సందర్భంలో అనారోగ్యానికి గురవుతున్న కార్మికులు ఎంతోమంది ఉంటారు. అలా అనారోగ్యానికి గురై వైద్య పరీక్షల కోసం కార్మికులు సెలవులు ఇవ్వాలని సదరు డిపో అధికారి దగ్గరికి వెళితే ముడుపులు ఇవ్వందే సెలవు మంజూరు చేయరని ఆరోపణలు ఉన్నాయి. డిపో పరిధిలోని ఓ ఉద్యోగి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుంటే సెలవు ఇవ్వాలంటూ సదరు అధికారుల వద్దకు వెళితే రూ.1000 గూగుల్‌పే, ఫోన్‌పే చేస్తేనే మంజూరు చేస్తామని హుకూం జారీ చేసినట్లు తెలిసింది. సదరు కార్మికుడు చేసేది ఏమిలేక అసిస్టెంట్ అధికారికి రూ.500లు ఫోన్‌పే చేశాడు. మరో ఆర్టీసీ డ్రైవర్‌కు ఇటీవల తీవ్ర వైరల్ ఫివర్ రావడంతో సెలవులు ఇవ్వాలని కోరగా సదరు డ్రైవర్ నుంచి రూ.2 వేలు వసూలు చేసినట్లు తెలిసింది. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ బోర్డు, డిపోలోని బోరు మోటార్ చెడిపోయిందని వాటిని మరమ్మతులు చేయించేందుకు కార్మికుల నుంచే సదరు అసిస్టెంట్ అధికారి డబ్బులు వసూళ్లు చేసినట్లు బాధిత కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇలా ప్రతీ పని విషయంలోను డిపో అధికారి, అసిస్టెంట్ అధికారి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వారి అక్రమాలను తట్టుకోలేక పోతున్నామని కార్మికులు పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.

కార్మికులను వేధించడంలో ఆ అధికారి దిట్ట

కామారెడ్డి ఆర్టీసీ డిపో పరిధిలోని కార్మికులను వేధించడంలో ఆ అధికారి దిట్ట అని సంస్థ కార్మికులు ఆరోపిస్తున్నారు. ఓ మహిళ కండక్టర్‌పై ప్రయాణికుడు ఫిర్యాదు చేస్తే డిపో స్పెయిర్ వద్ద నెలరోజుల పాటు గేటు వద్దనే ఎండలో కాపాలాగా వేయించి ఇబ్బందులకు గురిచేసిందని ఓ మహిళ కార్మికురాలు అని చూడకుండా వేధింపులకు పాల్పడింది. డిపో పరిధిలోని మరో కార్మికుడు అనారోగ్యం బాగోలేక డ్యూటీకి రాకపోవడంతో అతడిని చాంబర్‌కు పిలిపించి దుర్భాషలాడడమే కాకుండా టేబుల్‌పై ఉన్న ఫైళ్లతో దాడిచేసే ప్రయత్నం చేశారని సదరు కార్మికుడు ఆరోపించాడు. ఆరోగ్యం బాగోలేకున్నా డ్యూటీ చేయాల్సిందేనంటూ లేకుంటే చార్జ్ మెమో జారీ చేస్తానంటూ బెదిరించారు. మరో కండక్టర్ విధులు సక్రమంగా నిర్వహించలేదని అతనిపై ఇష్టానుసారంగా బూతులు తిడుతూ సస్పెండ్ చేస్తానంటూ బెదిరించినట్లు సదరు కండక్టర్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇలా వీరిపైనే కాకుండా డిపో పరిధిలోని చాలా మంది కార్మికులపై సదరు అధికారి, అసిస్టెంట్ అధికారి బెదిరింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

సదరు అధికారులపై ఆర్టీసీ ఎండీకి ఫిర్యాదు

కామారెడ్డి ఆర్టీసీ డిపో పరిధిలోని ఓ అధికారి మరో అసిస్టెంట్ అధికారి మామూళ్ల వసూళ్లు, బెదిరింపులు, వేధింపులపై కార్మికులు ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్‌కు ఇటీవల ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. వేధింపులకు గురైన బాధిత కార్మికులు గత నెలరోజుల కిందట కామారెడ్డి జేఏసీ నాయకులకు ఫిర్యాదు చేయడంతో వారు రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీలో రాజకీయాలు ఎక్కువగా అవుతున్నాయనే కారణంతో సంస్థలోని సంఘాలను తొలగించింది. దీంతో ఆర్టీసీ సంస్థలో సంఘాలు లేకపోవడంతో ఆర్టీసీ డిపోలోని అధికారులదే ఇష్టారాజ్యంగా మారినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. అధికారులను ప్రశ్నించేవారే లేకపోవడంతో కార్మికుల నుంచి బలవంతపు వసూళ్లు, డబ్బులు ఇవ్వని వారిని సస్పెండ్ చేస్తామని వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. అధికారుల వేధింపులు తాళలేక కార్మికులు మానసిక వేధింపులకు గురవుతున్నారు. కామారెడ్డి డిపోలోని సదరు అధికారులపై పైస్థాయి అధికారులు దృష్టి సారించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల అవినీతి అక్రమాలపై విచారణ

కామారెడ్డి ఆర్టీసీ డిపోలో ఓ ఇద్దరు అధికారులు బలవంతపు వసూళ్లు, వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని డిపో పరిధిలోని కార్మికులు పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పైస్థాయి అధికారుల ఆదేశాల మేరకు జోనల్ పరిధిలోని ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. రెండ్రోజుల క్రితం విజిలెన్స్ ఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్‌లు వచ్చి డిపో స్థాయి అధికారి, అసిస్టెంట్ అధికారుల అవినీతిపై బాధిత కార్మికుల నుంచి వివరాలు సేకరించినట్లు సమాచారం. మరో రెండ్రోజుల్లో కూడా సదరు విచారణ అధికారులు డిపోకు వచ్చి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను విచారించనున్నట్లు సమాచారం.

కార్మికుల ఆరోపణలు అవాస్తవం
● ఇందిర, డిపో మేనేజర్, కామారెడ్డి

కామారెడ్డి ఆర్టీసీ డిపోలోని పలువురు కార్మికులు డిపో స్థాయి అధికారులపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. తాము ఎవరిని కూడా వేధించలేదు. ఇబ్బందులకు గురి చేయలేదు. సక్రమంగా డ్యూటీ చేయాలని మాత్రమే ఆదేశించాం. డిపోలో నిబంధనల ప్రకారమే అందరం పని చేస్తున్నాం.

సీఐపై విజిలెన్స్ విచారణ కొనసాగుతుంది
● జానిరెడ్డి, ఆర్టీసీ రీజనల్ మేనేజర్, నిజామాబాద్

కామారెడ్డి ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న సీఐపై అదే డిపోలోని పలువురు కార్మికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. దీంతో ఆర్టీసీలోని విజిలెన్స్ అధికారులు సీఐపై విచారణ చేపడుతున్నారు. ప్రస్తుతానికైతే సీఐపైనే ఫిర్యాదు వచ్చింది. డిపోలో ఇతర అధికారులపై విచారణ జరగడం లేదు.

నూతన కోర్సుల్లో అడ్మిషన్లు వేగవంతం చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్‌కుమార్

కామారెడ్డి టౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లలో నూతన కోర్సుల్లో అడ్మిషన్‌లను వేగవంతం చేయాలని కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌లు, ఐటీఐ ప్రిన్సిపాళ్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లలో కొత్తగా ఆరు కోర్సులను ప్రారంభించిందని అడ్మిషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాల వారీగా అడ్మిషన్ల ప్రక్రియను సమీక్షించారు. అనంతరం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో ఆరు కోర్సులకు సంబంధించిన సీట్ల వివరాలను ప్రచారం చేయాలని, విద్యార్థులకు అవగాహన కల్పించి అడ్మిషన్లను పూర్తి చేయాలని ఐటీఐ ప్రిన్సిపాళ్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఐటీఐ కన్వీనర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

జిల్లాలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించే గ్రూప్ 3 పరీక్షలు డిసెంబరు 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల ధ్రువీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాల ఇతర ముఖ్యమైన సామగ్రి భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్ష కేంద్రాలకు రీజినల్ కో ఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు 8,300 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు గుర్తింపు



మాట్లాడుతున్న బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు నిట్టు వేణుగోపాల్

కామారెడ్డి టౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్‌లో కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు గుర్తింపు వచ్చిందని బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు నిట్టు వేణుగోపాల్‌రావు తెలిపారు. శుక్రవారం బ్యాడ్మింటన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్‌ను 2018లో ఏర్పాటు చేయగా అప్పటి నుంచి రాష్ట్ర అసోసియేషన్‌కు విన్నవించగా మూడురోజుల క్రితం గుర్తింపు వచ్చిందని తెలిపారు. కామారెడ్డి నుంచి పిల్లలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటే వారికి గుర్తింపు వస్తుందని వారికి రాబోయే రోజుల్లో క్రీడల కోటలో ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం గుర్తింపు రావడంతో పిల్లలకు తగిన అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షుడు మహిపాల్‌జైన్, కార్యదర్శి సురేష్, సందీప్, ముప్పారపు ఆనంద్, సంతోష్‌లు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టా అందేదెన్నడో?



జుక్కల్ శివారులో గల పోడు భూమి

- ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న రైతులు
- పోడు పేరుతో వేల ఎకరాలకు రాని పట్టాలు
- నాయకులు ఇచ్చిన హామీ నెరవేరని వైనం

7

వరిని ఆశించిన తెగులు

- వరికి మెడ విరుపు తెగులు
- సరైన దిగుబడి రాక ఆందోళనలో రైతులు



మెడ విరుపు తెగులు సోకడంతో నేలకు వాలిన వరి పంట

తాడ్వాయి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం ఎన్నో కష్టాలను ఓర్చి వరి సాగు చేసిన రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ సారి వర్షాభావంతో తొలుత ఖరీఫ్ సాగులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసినప్పటికీ తీవ్ర వర్షాభావం వల్ల పంటలు అంతగా ఎదగలేకపోయాయి. దీంతో రైతులు రెండోసారి కూడా నాట్లు వేసిన సందర్భాలు ఉన్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయాయి. ఖరీఫ్‌కు అన్ని రకాలుగా రైతన్నలు దుక్కులతో సిద్ధమైనప్పటికీ కాలం కాటేసింది. అయినా రెండో సారి వరి పంటను సాగు చేశారు. కాస్త ఆలస్యమైనా వరి చేతికి అందితే చాలు ఒక్క పంటతోనైనా సరిపెట్టుకుందామనుకున్న రైతుల ఆశలు సన్నగిల్లిపోయాయి.

● వరి పంటకు మెడవిరుపు తెగులు

తాడ్వాయి మండల వ్యాప్తంగా వరి పంటకు మెడ విరుపు తెగులు సోకుతోంది. దీంతో ఏపుగా పెరగాల్సిన వరి అధ్వానంగా మారుతోంది. పొట్టపోసుకునే సమయంలో వరి పంటను మెడ విరుపు విరిచేస్తుందని రైతుల్లో తీవ్రమైన ఆందోళన మొదలైంది. తాడ్వాయి మండలంలో దాదాపు 6,680 ఎకరాల్లో ఈసారి ఖరీఫ్‌లో రైతులు వరి పంటను సాగు చేశారు. మండలంలో ఎక్కువగా రైతులు వరి పంటనే సాగు చేశారు. ఓ వైపు మొక్కజొన్న, పత్తి, సోయా లాంటి ఆరుతడి పంటలు సాగు చేసినా అవి అంతంత మాత్రంగానే రైతులకు చేతికందాయి. కాగా రెండో పంట కోసం రైతులు రబీలో శనగ, కందులు వంటి విత్తనాలు అలికేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు వరి పంట ఈ పాటికి పొట్టపోసుకుని నూర్పిళ్లకు రావాల్సి ఉన్నా ఈసారి కాలం చేసిన జాప్యం వల్ల ఇంకా వరి కోతలు ప్రారంభం కాలేదు. ఇంతలోపు వరికి మెడ విరుపు తెగుళ్లతో తిప్పలు అధికమయ్యాయి. ఇప్పుడు వరి కోతలు ప్రారంభించిన రబీలో మరోసారి రైతులు వరి పంట సాగు చేసే పరిస్థితులు లేవు. ఒకవేళ సాగు చేస్తే ఖరీఫ్‌కు మళ్లీ ఆలస్యం అయ్యే పరిస్థితులు ఉన్నా యని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరా వరి సాగు కోసం దాదాపు 30 వేల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. పంటకోసం దుక్కులతో పాటు వరికోత మిషన్ల ఖర్చులు మరింత అదనంగానే అవుతున్నాయని వాపోతున్నారు. ఈ లెక్కన చూస్తే ఎకరం పొలంలో 20 క్వింటాళ్ల వరకు వరి దిగుబడి వచ్చే అవకాశముంటుందని అధికారుల అంచనా. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని రైతులు వాపోతున్నారు. మరోవైపు ఈసారి ఆలస్యమైన తొలకరి వర్షాలు ఖరీఫ్‌లో చివరిలో తుపాన్ ప్రభావంతో వరి పంట చెదిరిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అన్నిం టిని తట్టుకుని రైతులు కాపాడిన పంటకు ఇప్పుడు మెడవిరుపు తెగుళ్ల సోకి రైతులకు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. కోతలు మొదలు పెడదామనుకునే సంబురంలో ఉన్న రైతన్నకు ఈ మెడ విరుపుతో రంది మొదలైంది. ఈసారి కనీసం సాగు కోసం చేసిన పెట్టుబడులు అందని దయనీయ పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు వాపోతున్నారు.

మెడ విరుపుతో రెండు ఎకరాల్లో నష్టం వాటిల్లింది
● సూర్యకాంత్‌రెడ్డి, రైతు

రెండు ఎకరాల్లో వరి పంటకు మెడవిరుపు తెగుళ్లతో వట్టిపోయింది. పెట్టిన పెట్టుబడి కూడా రాదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

తెగులు నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
● నర్సింలు, ఏవో, తాడ్వాయి

వరి ఈనాక మెడపైన నల్లని మచ్చలు ఏర్పడి కంకులకు పోషకాలు అందకపోవడం వల్ల మెడలువిరిగి వేలాడుతుంటాయి. తద్వారా గింజలు తాలు పోతాయి. నత్రజని అధిక మోతాదులో వాడకం రాత్రి ఉష్ణోగ్రతలు 20డిగ్రీల కన్న తగ్గినప్పుడు పగటి ఉష్ణోగ్రతలు 25డిగ్రీల సెల్సియస్ ఉన్నప్పుడు గాలిలో తేమ 90 శాతం కన్న ఎక్కువ జల్లులు మబ్బులతో కూడిన వాతావరణం వారం రోజుల పాటు మంచుకురువడంతో అగ్గితెగులు వ్యాప్తి చెందడానికి అవకాశం ఉంటుంది. దీని నివారణకు నత్రజని వాడకాన్ని తగ్గించాలి. పైరుపై తెగుళ్ల లక్షణాలు కనిపిస్తే ఐసోప్రోతి ఏలియన్ 1.5 మి.లీ లేదా కాసుగా మైసిన్ 2.5మి.లీ నీటిచొప్పున కలుపుకొని 10 నుంచి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.

అర్గుల్‌లో భారీ చోరీ



అర్గుల్‌లో చోరీ జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసుల

జక్రాన్‌పల్లి, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్ గ్రామంలో మగ్గిడి గంగాధర్ ఇంట్లో ఎవరు లేని మిట్టమధ్యాహ్నం గుర్తుతెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. ఎస్సై సీహెచ్.తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం అర్గుల్ గ్రామంలో మగ్గిడి గంగాధర్ పనినిమిత్తం ఆర్మూర్‌కు వెళ్ళగా ఇంట్లో ఉన్న భార్య మధ్యాహ్నం పక్కింటికి వెళ్ళి గంట తర్వాత వచ్చి చూసేసరికి ఇంటి తాళలు తెరిచి ఉన్నాయని లోపలికి వెళ్ళి చూడగా బెడ్‌రూంలోని సుమారు రూ.4లక్షల నగదుతో పాటు బంగారు నెక్లెస్, ఐదు తులాల బంగారు తీగ కనిపించలేదు సంఘటన స్థలాన్ని డిచ్‌పల్లి సీఐ మల్లేష్, ఎస్సై సీహెచ్.తిరుపతి, పోలీసులు పరిశీలించారు.

నాటు సారా బట్టీలపై దాడులు

సిరికొండ అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి):మండలంలోని పలు గ్రామాల్లో నాటుసారా తయారు చేసే బట్టీలపై డీటీఎఫ్, ఎన్‌ఫోర్సుమెంట్ అధికా రులు దాడులు చేసి 20 లీటర్ల గుడుంబ/నాటుసారాను పట్టుకుని ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ భీమ్‌గల్ సీఐ వేణుమాధవ్ తెలిపారు. చీమన్‌పల్లి, పందిమడుగు, జినిగ్యాల, దూప్యతండా, మహిపాల్ తండాలలో దాడులు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. 20 లీటర్ల నాటుసారను స్వాదీనం చేసుకుని ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని సీఐ తెలిపారు. రోడ్డుపై వాహనాల తనిఖీలు చేస్తుండగా పాకాలకు చెందిన సబావట్ శ్రీనివాస్ వద్ద నాటు సారా లబించినట్లు ఆయన తెలిపారు.

బైకు దొంగకు ఏడాది జైలు శిక్ష

నందిపేట, అక్టోబరు 18: నందిపేట మండల కేంద్రంలో బైకును దొంగిలించిన కేసులో దొంగకు ఏడాది జైలు శిక్ష పడ్డట్లు ఎస్ఐ ఏ హరిబాబు తెలిపారు. 09.12.2023న నందిపేట మండల కేంద్రంలోని తిమ్మల పోశెట్టికి చెందిన మోటారు సైకిల్‌ను సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలం, ఏరుకూడు గ్రామానికి చెందిన గోపాల వంశీ అనే యువకుడు దొంగిలించాడు. అప్పటి ఎస్ఐ జి.రాహుల్ కేసు నమోదు చేసుకొని నిందితుడిని బైక్‌తో పాటు కోర్టులో హాజరుపరిచారు. ఏపీపీ రామకృష్ణ కేసు వాదించగా శుక్రవారం ఆర్మూర్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వేముల దీప్తి కేసును విచారించారు. నేరం రుజువు కావడంతో గోపాల వంశీకి ఏడాది పాటు సాధారణ జైలు శిక్ష విధించినట్లు నందిపేట ఎస్ఐ ఏ. హరిబాబు వివరించారు.

బాల్కొండ తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసు

ముప్కాల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరిగిన సంఘటనపై బాల్కొండ తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం అయినందున ప్రోటోకాల్ ప్రకారం ఫ్లెక్సీలో సీఎం రేవంత్‌రెడ్డి ఫోటో పెట్టకపోవడంపై రాష్ట్ర ఖనీజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ ఘటనపై మూడు రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రామారెడ్డి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండల కేంద్రంతో పాటు తదితర గ్రామాల్లో ఎనిమిది మంది బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ నిర్వహించినట్లు శుక్రవారం రామారెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మాగౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కల్వకుంట్ల మదన్ మోహన్‌రావు నేతృత్వంలో రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్దిదారులకు ఇంటింటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, కిషన్, బండి ప్రవీణ్, గోవింద్ నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

గాంధారి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పోచమ్మరేవు వాగుపై వంతెనతో పాటు లింగంపేట రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును శుక్రవారం రైతులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి వాగుపై వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో పంటపొలాలకు వెళ్లెందుకు ఇబ్బందులు పడేవారమని ప్రస్తుతం వంతెనతో పాటు బీటీ రోడ్డు మంజూరు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ సంతోష్, ఎర్రాల గోపాల్, బెజుగం సంతోష్, శ్రీనివాస్, తాడ్వాయి విఠల్, పత్తిరవి, నరేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

లింగంపేట, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని పాఠశాలల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంఈవో శౌకత్ అలీ అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో ఆటోమెటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టర్ (అపార్)పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతీ నెల మూడవ శనివారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి పిల్లల ప్రగతిపై చర్చించాలని ఆయన సూచించారు.

పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని డిమాండ్

ముప్కాల్, అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు డి.సత్యనంద్, ఓ.రమేష్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 నుంచి ఇప్పటి వరకు రావల్సిన ఐదు డీఏలలో నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న నిర్వహించే క్యాబినెట్ సమావేశాల్లో నిర్ణయం తీసుకొని ప్రకటించాలని కోరారు. ఇప్పటికే ఉద్యోగులు చాలా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డీఏలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలకు ప్రజలకు వివరించాలని బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు యామాద్రి బాస్కర్ అన్నారు. శుక్రవారం ఆలూర్ మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ జిల్లా పార్టీ పిలుపు మేరకు బీజేపీ కార్యకర్తలు వంద సభ్యత్వాలు నమోదు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

ఏర్గట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటును నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండంలోని గుమ్మిర్యాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వచ్చే సంవత్సరం మార్చి నెలలో జరగబోయే కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామబాద్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రతీ ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్న ఉపాధ్యాయులు

రోడ్లపై వ్యర్థాలతో వాహనదారులకు ఇబ్బందులు

ముప్కాల్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై మొక్కజొన్న పంటను నూర్పిడి చేయగా మిగిలిన వ్యర్థాలను రోడ్డుపై అలాగే వదిలి వేయడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. ముప్కాల్ మండలం నల్లూర్ పెద్దవాగు రోడ్డు వెంబడి ఇరువైపుల మొక్కజొన్న నూర్పిళ్ల వ్యర్థాలను వదిలివేయడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. రోడ్డు వెంబడి మొక్కజొన్న వ్యర్థాలతో గాలి వీచిన సమయంలో వాహనదారులకు ఎదురుగా వచ్చే ఇతర వాహనాలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఒక పక్క రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారుతుండగా మరోవైపు ఈ మొక్కజొన్న వ్యర్థాలతో మరిన్ని అవస్థలు తప్పడంలేదు. గతంలో వ్యర్థాలను హరితహరం చెట్లపై వేయడం వల్ల వేసవిలో ప్రమాదవశాత్తు మొక్కజొన్న వ్యర్థాలకు నిప్పంటుకొని హరితహరం చెట్లు కూడా కాలిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై ఉన్న వ్యర్థాలు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● వ్యవసాయ శాఖ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కోటగిరి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కోటగిరి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయంలో లక్ష రూపాయల రుణమాఫీకి తీవ్ర జాప్యం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రుణమాఫీ త్వరితగతిన జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన రైతులకు రుణమాఫీ అవుతుందని స్పష్టం చేశారు. రైతులను రుణ విముక్తి చేసేందుకు ప్రభుత్వం రుణమాఫీతో పాటు బోనస్ ధరను అందిస్తుందన్నారు. బోనస్‌తో రైతులకు మరింత లాభం చేకూరనుందన్నారు. పండించిన పంటను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి 11వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ నియోజకవర్గానికి 4వేల ఇళ్లు మంజూరు కానున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లమంజూరు చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నాయకులు విబేధాలను వీడి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే పూర్తిస్థాయి ఇన్‌చార్జిగా ఉంటారని కార్యకర్తలు ఎలాంటి అయోమయానికి గురి కావాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ విషయమ్మై ఇటీవల స్పష్టం చేశారని గుర్తుచేశారు. కార్యకర్తలందరు ఏకతాటిపైకి రావాలని ఎమ్మెల్యే పోచారం సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు.

నవీపేటలో చోరీ



మిట్టాపూర్ సమీపంలో పొదల్లో బైక్

నవీపేట,అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టాపూర్, ఫకీరాబాద్, నాగేపూర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ముగ్గురు దుండగులు నెంబర్ ప్లేట్ లేని పల్సర్ బైక్‌పై వచ్చి దారి దోపిడీకి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన ప్రకారం మండలంలోని శివతండాకు చెందిన నరేష్‌కుమార్ శుక్రవారం తెల్లవారు జామున బైక్‌పై బాసర రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా మిట్టాపూర్ సమీపంలో నరేష్‌కుమార్ బైక్‌ను అటకాయించి అతనిని కత్తితో బెదిరించడంతో పాటు చేతులతో దాడి చేశారు. అనంతరం అతని బైక్‌ను పొదల్లో పడేసి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్, 2500రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. ఫకీరాబాద్ సమీపంలో నిజామాబాద్ మండలం మల్కాపూర్‌కు చెందిన వ్యక్తి బైక్‌పై బాసర వైపు వెళ్తుండగా అతనిపై దుండగులు రాడ్‌తో దాడి చేయడానికి యత్నించగా అతడు పారిపోయాడు. నాగేపూర్ సమీపంలో అదే గ్రామానికి చెందిన నగేష్‌ను కత్తితో బెదిరించి సెల్‌ఫోన్, 2వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి సెల్‌ఫోన్‌ను సైతం దుండగులు ఎత్తుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యోగాలో విద్యార్థులు రాణించాలి

● సబ్‌కలెక్టర్ వికాస్



యోగా విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, బోధన్ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యోగా పోటీలలో రాణించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. ప్రతి విద్యార్థి యోగాపై విద్యార్థి దశ నుండే మక్కువ పెంచుకోవాలన్నారు. శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో 5వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో ప్రతిభ కనబర్చిన బోధన్ విజయసాయి విద్యార్థులను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకు ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. యోగాసనాల ప్రయోజనాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థుల్లో యోగాసనాలపై మక్కువ పెరగడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యోగాలో ప్రతిభ్యాకనబర్చిన విద్యార్థులు ఎస్.తేజస్, కపిల్, వాతర్ రావు, ,ావిక్రాంతి, ఓంకార్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, చక్రవర్తి తదితరులున్నారు.

సోయాపంటను కొనుగోలు కేంద్రానికి తరలించాలి

● మార్కెట్ కమిటీ, సొసైటీ చైర్మన్‌లు

కమ్మర్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సోయా రైతులకు ఇబ్బందులు కలుగకుండా సోయ కొనుగోల్లు జరుగుతాయని రైతులు ప్రభుత్వ నిబంధనలు తూచాతప్పకుండా పాటిస్తు కోనుగోలు కేంద్రాలకు పంటను తరలించి టోకెన్ ప్రకారం తూకం చేయించుకోవాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య, సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్ అన్నారు. శుక్రవారం కమ్మర్‌పల్లి సొసైటి పరిధిలోని ఉప్లూర్ గ్రామంలోని గోదాంవద్ద మారెట్కుట్ కమిటి వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, స్థానిక రైతులతో కలిసి సోయాకోనుగోలు కేంద్రాన్ని కలిసి ప్రారంభించారు. రైతులు ముందస్తుగానే టోకెన్‌లు తీసుకొని తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు బద్దం చిన్నారెడ్డి, తిప్పిరెడ్డి శ్రీనివాస్, పిప్పెర అనీల్, బద్దం రమేష్ రెడ్డి, కొమ్ముల రవిందర్, బోనగిరి లక్ష్మణ్, అవారి సత్యం, సొసైటి డైరెక్టర్‌లు, కార్యదర్శి శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు మండలాల వాలీబాల్ జోనల్ సెలక్షన్స్

కమ్మర్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, మోర్తాడ్ మండలాలకు చెందిన వాలీ బాల్ అడర్ 17 బాలబాలికల జోనల్ సెలక్షన్స్ మండల విద్యాధికారి ఎన్ ఆంధ్రయ్య, ఇన్‌చార్జ్ హెచ్ ఎం లక్ష్మీనర్సయ్యల అధ్యక్షతన జరిగాయి. పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ క్రీడల్లో కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాలకు చెందిన క్రీడాకారులతో పాటు మండలకేంద్రాంలోని మినిమి, విజ్ఞనజ్యోతి, శ్రీవిద్యాసాయి పాటశాలలకు చెందిన క్రీడాకారులు సైతం తమ ప్రతిభను కనబర్చగా వారిలో జోనల్ క్రీడలకు ఎంపిక చేశారు. వాలీబాల్ అండర్ 17 క్రీడల విభాగంలో అసమాన ప్రతిభను కనబర్చి జోనల్‌కు ఎంపికైన క్రీడాకారులను ముఖ్యఅతిదులు అభినందించారు. కాగా శనివారం నిజామాబాద్ డిఎస్ఏ క్రీడామైదానంలో జరిగె జిల్లా స్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటారని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పిడి నాగభూషణం, ఉపాధ్యాయులు రాజేశ్వర్ గౌడ్, మూడు మండలాల వ్యాయమ ఉపాధ్యాయులు శ్యామ్, మాధురి, సింధు, బాలు, అజయ్, రాజు, విడిసి అధ్యక్షుడు బోగ రామస్వామి స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి : సీపీఎం

ఆర్మూర్‌టౌన్. అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కమలానెహ్రూ కాలనీలో శుక్రవారం సీపీఎం 5వ మహాసభను నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీపీఎం జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రమేష్‌బాబు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని విస్మరించిందని, పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో మతో న్మాదాన్ని ఎదుర్కొనేందుకు ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నా రు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో దుర్గాప్రసాద్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

● డీఈవో దుర్గాప్రసాద్

నవీపేట్,ాఅక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన ,ావిద్యను అందించ్వాలని డీఈవో దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వంటగదిని సైతం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎస్ఏ-1 పరీక్షలు రాయ్యడానికి విద్యార్థులను సంసిద్ధం చేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, 10వ తరగతి పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి కవిత, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

బోధన్‌రూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రం సమీపంలో శుక్రవారం అతివేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో తగ్గెల్లి గ్రామానికి చెందిన సాయిగొండకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం బోధన్ ఆసుపత్రికి తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక ట్రాక్టర్ నడిపే వారు ట్రాక్టర్‌లను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుకరవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రమాద ఘటనపై రూరల్ పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

నాటుకోళ్ల పెంపకం లాభదాయకం

● మండల సమాఖ్య ప్రతినిధులు



నాటుకోళ్ల పెంపకాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బోధన్‌రూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): నాటుకోళ్ల పెంపకం లాభదాయకమని మండల సమాఖ్య ప్రతినిధులు రామెల్ల లక్ష్మీ అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని మినార్‌పల్లి గ్రామంలో శాంతి మండల సమాఖ్య పరిధిలో ఏర్పాటు చేసిన పౌల్ట్రీ నాటు పెరటి కోళ్ల పెంపకం కేంద్రాన్ని మండల సమాఖ్య ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. 3లక్షల రూపాయలతో కోళ్లను పెంచుతూ తమ జీవనాధారాన్ని కొనసాగిస్తున్న నిర్వాహకురాలు అంజలితో నాటుకోళ్ల పెంపకం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మినార్‌పల్లిలో పాడి పశువులు, న్యూ ఎంటర్ ప్రైజెస్ ఫుడ్ ప్రాసెసింగ్, రకరకాల అభ్యివృద్ధి వ్యాపారాల కోసం మండలంలోని బ్యాంకులు స్త్రీనిధి నుండి రుణం పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : సీఐ

బోధన్‌రూరల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని బోధన్ పట్టణ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ అన్నారు. శుక్రవారం ఇటీవల రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న స్థలాన్ని పరిశీలించారు. సాలూర క్యాంప్, నాగన్‌పల్లి, సాలూర క్యాంప్ గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ,ాఢీకొని మృతి చెందిన ఘటనపై ఆరా తీశారు. ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. రాత్రిపూట కాలి నడకన వెళ్లే వారు జాగ్రత్తలు పాటించి నడవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ వెంకట నారాయణ, పోలీసులు తదితరులున్నారు.

కొండాపూర్‌లో ఇద్దరికి డెంగ్యూ

సిరికొండ అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరికి డెంగ్యూ పాజిటీవ్ రావడంతో గ్రామంలో ఆరోగ్య సిబ్బంది పరిశీలన చేశారు. డెంగ్యూ వచ్చిన వారి ఇళ్ల వద్ద , సమీపాన లార్వ సర్వే చేశారు. పరిసర ప్రాంతాల్లో, వారి ఇళ్ల వద్ద డెమోపాస్,ఫైరీత్యం లాంటి రసాయన మందులను పిచి కారి చేయించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అరవింద్, సూపర్‌వైజర్‌లు మండోదరి, నిర్మలదేవీ, ఆరోగ్య సిబ్బంది రమేష్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరోజు జైలుశిక్ష

అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అతిగా మద్యం సేవించి వాహనం నడిపించిన కేసులో శుక్రవారం బోధన్ కోర్టు సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి శుక్రవారం ఒకరోజు జైలుశిక్షతో పాటు 5వేల రూపాయల జరిమాన విధించారు. పట్టణానికి చెందిన మీరాజ్ పఠన్ అనే వ్యక్తి గురువారం అతిగా మద్యం సేవించి వాహనం నడపడంతో పోలీసులు గుర్తించి శుక్రవారం కోర్టులో హాజరుపర్చారన్నారు. ఈ సందర్భంగా కోర్టు న్యాయమూర్తి శేషతల్ప సాయి మద్యం తాగి వాహనం నడిపించిన వ్యక్తికి ఒకరోజు జైలుశిక్షతో పాటు 5వేలరూపాయల జరిమానను విధించినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని, పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు.

కానిస్టేబుల్ చిత్రపటానికి నివాళులు



కానిస్టేబుల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఏసీపీ

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో శుక్రవారం కానిస్టేబుల్ బొప్పన గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐ పురుషోత్తంలు నివాళులు అర్పించారు. జక్రాన్‌పల్లికి చెందిన గణేష్ గతంలో మావోయిస్టులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన కానిస్టేబుల్ గణేష్‌కు నివాళులు అర్పించి కుటుంబసభ్యులతో మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీచైర్మన్ కల్లెం బోజారెడ్డి, బొప్పెని విజయ్, గణేష్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

దళారులకు వరిధాన్యం విక్రయించి మోసపోవద్దు

● ఎంపీడీవో సంతోష్‌కుమార్

భీమ్‌గల్‌రూరల్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఎంపీడీవో సంతోష్‌కుమార్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని మెండోర గ్రామంలో ఐకెపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం, దొడ్డు రకం వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తారని రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఐకెపీ ఏపీఎం రవీంధర్, సీనియర్ సెర్ప్ అధికారులు కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, గడాల రఘు, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు18(ఆంధ్రజ్యోతి), కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలకు ప్రజలకు వివరించాలని బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు యామాద్రి బాస్కర్ అన్నారు. శుక్రవారం ఆలూర్ మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ జిల్లా పార్టీ పిలుపు మేరకు బీజేపీ కార్యకర్తలు వంద సభ్యత్వాలు నమోదు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నందిపేట, అక్టోబరు18: నందిపేట, మక్లూర్ మండలాల పరిధిలో ఉన్న 33/11కేవి సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయ కలుగుతుందని నందిపేట డివిజన్ ట్రాన్స్‌కో ఏడీఎం అశోక్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి మధ్యాహ్నా 7గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడీఈ చెప్పారు. దీనికి నందిపేట, మాక్లూర్ మండలాల పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులు సహకరించాలని నందిపేట ట్రాన్స్‌కో ఏడీఈ ఎం అశోక్ కోరారు.

రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు

పిట్లం అక్టోబర్ 18:ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ గ్రామా గ్రామాన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని చిల్లర్గి(పిట్లం)విండో చైర్మెన్ శపథంరెడ్డి అన్నారు. శుక్రవారం సహకార సంఘం పరిదిలోని చిల్లర్గి, రాంపూర్, గౌరారం, గౌరారంతండ, బండాపల్లి, మద్దెల్‌చెర్, ఆయా గ్రామాలలో వరి దాన్యం కొనుగోలు కేద్రాలను రైతులతో కలిసి చైర్మెన్ ప్రారం భించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిష్టర్ పిట్లం క్లస్టర్ మురళీ ధర్‌గౌడ్, ఎంపీడీవో కమలాకర్, కార్యదర్శి సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ డీఈగా వీవీ.రాజేశ్వరరావు

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ డీఈగా వివి. రాజేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా నిజామాబాద్ ఎంఆర్‌పీ నుంచి బదిలీపై వచ్చారు. ఆయనను ఐఎన్‌టీయుసీ 327యూనియన్ 1104 యూనియన్ నాయకులు కలిసి సన్మానించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు ఎంపిక

జక్రాన్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎడెం వనజ, ఎడెం సరితలు ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు గంగామోహన్ తెలిపారు. వరంగల్ జిల్లాలో శుక్రవారం ఈనెల 20వ తేదీ వరకు జిల్లాలో జరిగే 9వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. క్రీడా పోటీలకు ఎంపికైన వనజ, సరితలను ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

మహిళకు చికిత్స కోసం ఎమ్మెల్యే ఎల్‌వోసీ అందజేత

వేల్పూర్; అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ చికిత్స ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి భరోసా కల్పించారు. శుక్ర వారం వేల్పూర్ మండలం మోతె గ్రామానికి చెందిన ఎం.రమణి ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి రమణి మెరుగైన చికిత్స కోసం రూ.2లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు.



మందిరాన్ని ప్రారంభిస్తున్న స్వామిజీ

ప్రారంభమైన శ్రీజయలక్ష్మి మాత అన్నపూర్ణ మందిరం

- ప్రారంభించిన గణపతి సచ్చిదానంద స్వామి
- హాజరైన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని గంగాస్థాన్ ఫేజ్-2లో గల ఉత్తర తిరుపతి క్షేత్రంలో నూతనంగా నిర్మించిన శ్రీజయలక్ష్మీమాత అన్నపూర్ణ మందిరం, ఉత్తర తిరుపతి కళ్యాణ మండపాన్ని అవదూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం ఉత్తర తిరుపతి క్షేత్రం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీజయలక్ష్మీమాత అన్నపూర్ణ మందిరం, ఉత్తర తిరుపతి కళ్యాణ మండపాలను ప్రత్యేక పూజలు నిర్వహించి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి ఆధునిక జీవితంలో భక్తులలో ఆధ్యాత్మిక చింతన తగ్గిపోతుందని, దీంతో సమస్యలవలయంలో చిక్కుకొని అనేకమైనటువంటి అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. దైవభక్తి మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యంతో ఉంటామని, ప్రతీరోజు దైవదర్శనం, దైవచింతన చేయడం మంచిదని అన్నారు. ఉత్తర తిరుపతి క్షేత్రం దినదిన అభివృద్ధి చెందుతూ భక్తులకు దివ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని అన్నారు. ఉత్తర తిరుపతి క్షేత్రంలో వసతుల సౌకర్యం కోసం మరికొంతస్థలం కోసం ప్రభుత్వం చేయూతనివ్వాలని సూచించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ భగవంతుని అనుగ్రహంతోనే ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడి నుంచి నేడు పీసీసీ అధ్యక్షుడిగా నియమితులయ్యానని అన్నారు. స్వామీజీలు చూపిన మార్గంలో నడుచుకుంటూ ఆధ్యాత్మిక చైతన్యానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూనే హిందువుగా పుట్టడం గర్విస్తున్నానని అన్నారు. నాడు ఇళ్ల ముందర కళ్యాణాలు చేసుకునేవారని, నేడు ప్రతీఒక్కరు కళ్యాణ మండపాల్లో వైభవంగా జరుపుకుంటున్నారని, భగవంతుని చెంతలోనే కల్యాణం నిర్వహించుకునేలా ఉత్తర తిరుపతి క్షేత్రంలో కళ్యాణ మండపం నిర్మించడం అభినందనీయమని అన్నారు. మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని, అది ఇలాంటి స్వామీజీల యొక్క క్రమశిక్షణ మార్గదర్శకంలోనే సాధ్యమవుతుందని అన్నారు. అంతకుముందు ఉత్తర తిరుపతి క్షేత్రంలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.



ప్రవచనాలు చేస్తున్న స్వామిజీ, పక్కన టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్

పోడు భూములకు పట్టా అందేదెన్నడో?

- ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నరైతన్నలు
- పోడు పేరుతో వేల ఎకరాలకు రాని పట్టాలు
- ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీ నెరవేరని వైనం



జుక్కల్ శివారులో గల పోడు భూమి

పెద్దకొడప్‌గల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మారుమూల ప్రాంతమైన జుక్కల్ నియోజకవర్గంలోని ఏ మండలంలో చూసినా ప్రస్తుతం వినిపిస్తున్న సమస్య పోడుభూములు. పోడు భూములన్న కారణంగా 2018 నుంచి సాగు భూములకు పట్టాలు రాకపోవడంతో నియోజకవర్గంలోని ఆయా మండలాలల్లో రైతన్నలకు కలవర పెడుతున్న సమస్య. 2018 సంవత్సరం వరకు ఈ భూములకు పట్టాపాసు పుస్తకాలు ఉండగా, రైతులు వీటిపై ఆయా మండలాల బ్యాంకులలో పంట రుణం తీసుకున్నారు. అయితే 2018 సంవత్సరంలో ధరణి పోర్టర్ రావడంతో పోడు భూములకు పట్టాలు రాలేదు. దీంతో ఆనాటి నుంచి నేటివరకు పోడు భూములకు సంబంధించిన రైతన్నలు వీటికి పట్టాలు ఎప్పుడో స్తాయోనని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా మారిన ఈ అంశంపై ఆయా పార్టీల నాయకులు తమ రాష్ట్రనాయకులతో ఈ సమస్య గురించి వివరించి మ్యానిఫెస్టోలో పొందుపర్చారు. జుక్కల్ నియోజకవర్గానికి ప్రధాన పార్టీల అగ్రనాయకులు రాగా వారు కూడా ఎన్నికల అనంతరం తాము గెలిచిన తర్వాత పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని పోడు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదల ప్రభుత్వంగా చెప్పుకునే ఈ ప్రభుత్వం అయిన తమ సమస్యకు పరిష్కారం చూపాలని పోడు రైతులు ఆశగా చూస్తున్నారు.

నియోజకవర్గంలో 2వేల ఎకరాలలో పోడు భూములు

జుక్కల్ నియోజకవర్గంలోని జుక్కల్, పెద్దకొడప్‌గల్, పిట్లం, నిజాంసాగర్ మండలాల పరిధిలో సుమారు 2వేల ఎకరాలలో పోడు భూములు ఉన్నాయి. 2018 వరకు ఈ భూములకు పట్టాలు ఉండగా, ఆ తర్వాత పట్టా పాసు పుస్తకాలు రాలేదు. జుక్కల్ మండలంలోనే అత్యధికంగా పోడుభూములు ఉన్నాయి. జుక్కల్ మండలంలోని జుక్కల్, బస్వాపూర్, ఖండెబల్లూర్, కౌలాస్, మైబాపూర్, గుండూర్, కంఠాలి, నాగల్‌గాం, హంగర్గ గ్రామాల పరిధిలో పోడు భూములు ఉన్నాయి. ఇక నిజాంసాగర్ మండలంలోని కొన్నిగ్రామాలు, పెద్దకొడప్‌గల్ మండలంలోని పోచారంతో పాటు మరికొన్ని గ్రామాలలో, పిట్లం మండలంలో కొంతభాగం పోడు భూములు ఉండగా, ఈ రైతులందరికీ పట్టా పాసు పుస్తకాలు రాలేదు. దీంతో పోడు సాగుదారులందరూ తమ పోడు భూములకు పట్టాలెప్పుడొస్తాయోనని ఎదురుచూస్తున్నారు.

పోడు భూములకు ప్రభుత్వ పథకాల కోత

ప్రభుత్వ పరంగా రైతులకు అందిస్తున్న రైతుబంధు, రైతుబీమా, రైతు రుణమాఫీ లాంటి పథకాలు పోడు భూములకు కోత విధించారు. గతంలో పోడు భూములకు బ్యాంకు అధికారులు వన్‌బీ, పహాణి ఆధారంగా రుణాలు ఇవ్వగా ఇటీవల జరిగిన రుణమాఫీలో ఈ భూములకు సంబంధించిన రుణాలు మాఫీ అయ్యాయి. అయితే తిరిగి రుణం తీసుకునేందుకు సంబంధిత రైతన్నలు బ్యాంకుకు వెల్లగా వన్‌బీ, పహాణి తీసుకరావాలని బ్యాంకు అధికారులు సూచించారు. ఇక ఆన్‌లైన్ సేవలలో వీటికి పహాణి, వన్‌బీ రాకపోవడంతో పోడు భూముల రైతులకు బ్యాంకు అధికారులు రుణం ఇవ్వడం లేదు. అంతేగాక ప్రభుత్వం పంటసాయం కోసం రైతన్నలకు ఇచ్చే రైతుబంధు (రైతు భరోసా) కూడా అందడంలేదు. దీంతో పాటుగానే రైతుబీమాకు కూడా పోడు రైతులు దూరం అవుతున్నారు.

పోడు భూములకు పట్టాలు కోరుతూ ఉద్యమాలు

గత అసెంబ్లీ ఎన్నిలకు ముందు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ జుక్కల్ మండలంలో సీపీఎం ఆధ్వర్యంలో జుక్కల్ నుంచి జుక్కల్ చౌరస్తా వరకు పాదయాత్ర సాగగా, ఈ పాదయాత్రలో రాష్ట్ర సీపీఎం నాయకులు తమ్మినేని వీరభద్రం హాజరై పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేశారు. అనంతరం స్వర్గీయ తెలంగాణ ప్రజానౌక గద్దర్ కూడా ఒక కార్యక్రమానికి హాజరై పోడుభూములకు పట్టాలివ్వాలని నినదించారు. అప్పటి నుంచి నేటివరకు రైతులతో సహా సీపీఎం నాయకులు పోరాటం చేస్తున్న ఫలితం మాత్రం రాలేదు.

బీఆర్ఎస్ హయాంలో తాత్కాలిక పాసుపుస్తకాలు

గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పోడుభూములకు రాష్ట్రవ్యాప్తంగా తాత్కాలికంగా పట్టా పాసుపుస్తకాలు అందజేసింది. జుక్కల్ నియోజక వర్గంలో కూడ కొంతమంది రైతులకు ఈ తాత్కాలిక పాసుపుస్తకాలు వచ్చాయి. అయితే ఈ పాసు పుస్తకాలకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో లేవని, దీంతో ఈ తాత్కాలిక పాసు పుస్తకాలు దేనికీ పనికి రావడం లేదని రైతన్నలు వాపోతున్నారు.

నీటిమూటగా మారిన ఎన్నికల హామీలు

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జుక్కల్ నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా ఉన్న ఈ అంశానికి తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ఆయా పార్టీలు సిద్ధమై తాము ఎన్నికల్లో గెలవగానే పోడుభూముల సమస్యలను పరిష్క రిస్తామని హామీని ప్రచారాస్త్రంగా మార్చుకున్నారు. ఈ అంశం చాలాకాలంగా జుక్కల్‌లో ఉందని తొందరగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రదాన నేతలు ఈ విషయంపై పోడు రైతులకు భరోసా కల్పించిన నేటికీ పోడు భూముల సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో పోడు రైతులు ఊసూరుమంటున్నారు.



మా భూములకు పట్టాలు రాలేదు

- హైమద్, రైతు, బస్వాపూర్

నాకు మా గ్రామ శివారులో భూమి ఉంది. అయితే గతంలో ఈ భూములకు పట్టా పాసుపుస్తకం ఉండగా నేను ప్రభుత్వ పరంగా లబ్ధిపొందాను. అయితే 2018 సంవత్సరంలో వచ్చిన ధరణి పోర్టర్ వలన మా భూములకు పట్టాలు రాలేదు. దీంతో ప్రస్తుతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నా. ఈ భూములలో పంటసాగు చేస్తున్నా వచ్చిన పంటను అమ్ముకుందామంటే ఆన్‌లైన్‌లో నమోదు కాని కారణంగా పంట అమ్మలేకపోతున్నాను. ఏదైనా అవసరం పడి అత్యవసర పరిస్థితులలో గుంట అమ్ముదామన్నా వీలు కావడం లేదు.



మాకు రైతుబంధు రావడం లేదు

- రాములు, రైతు, బస్వాపూర్

పోడు భూముల కారణంగా మా వద్ద భూమికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందడంలేదు. రైతుబంధుతో పాటు ఇతర ఏ పథకాలూ అందడం లేదు. రైతు రుణమాఫీ జరిగినా కొత్త రుణాలు తీసుకునేందుకు వీలు కావడం లేదు. ఎన్నికల సమయంలో నాయకుల ఇచ్చిన హామీ ప్రకారం పట్టాలు వస్తాయనుకుంటే ఇంత వరకు ఆ ఊసే లేదు. ఏం చేయాలో తెలియడం లేదు. ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించి పోడు భూములకు పట్టాలు ఇస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

ఎత్తిపోతలా..

ఎత్తిపోయిన పథకమా?

- మూడు మోటార్లు దొంగతనం
- ట్రాన్స్‌ఫార్మర్ అపహరణ
- పట్టించుకోని అధికారులు.. మండిపడుతున్నరైతులు





నీరు ఎత్తిపోసే మోటారు



పొలాలకు నీరు ఎత్తిపోసిన మోటారు (ఫైల్)

ఆంధ్రజ్యోతి పరిశీలన



కొండూరు గ్రామ శివారులోని చెరువు

మోపాల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతు పంట పొలాలకు సాగునీరు అందించేందుకు 2016 సంవత్సరంలో నిజామాబాద్ రూరల్ మండలంలోని ఆకుల కొండూరు గ్రామంలో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకానికి 195.25 లక్షల వ్యయంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ ఎత్తిపోతల పథకం గత మూడు సంవత్సరాల నుంచి నడవకపోవడంతో పట్టించుకునేవారు కరువయ్యారని ఈ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఉన్న మూడు మోటార్లను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఒక్కోక్క మోటారు విలువ సుమారు 3 లక్షల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. ఈ మోటారుతో పాటు అక్కడున్న ట్రాన్స్‌ఫార్మర్ కూడా అపహరణకు గురైందని తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 410 ఎకరాలకు పైపుల ద్వారా నీరు అందేదని ఆకుల కొండూర్, అశోక్‌ఫారం రైతులు వివరించారు. ఈ పథకం ప్రారంభమైనప్పుడు మూడు నాలుగు సంవత్సరాలపాటు రైతులకు పుష్కలంగా సాగునీరు అందడంతో ఈ ప్రాంత రైతులందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. ఎత్తిపోతల పథకం భవనం వద్ద ఎలాంటి రక్షణ లేకపోవడంతో దుండగులు దీన్ని ఆసరాగా చేసుకొని ఇందులో ఉన్న మిషన్‌లను ఎత్తుకెళ్లారని తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. గతంలో ఈ ప్రాంతానికి సాగునీరు అందకపోవడంతో ఈ ప్రాంత రైతులు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి మొర పెట్టుకోవడంతో ఆకుల కొండూరు గ్రామానికి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేసి తొందరగానే పనులు ప్రారంభించారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సందర్శించి పనులు త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు.



ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించాలి

- సుమన్, రైతు

మూతపడిన ఆకుల కొండూర్ ఎత్తిపోతల పథకాన్ని అధికారులు త్వరగా ప్రారంభించాలి. గతంలో ఈ పథకం ద్వారా ఈ ప్రాంతంలోని రైతులకు సాగునీరు పుష్కలంగా అందేది. ఇప్పుడు అందకపోవడంతో కొంతమంది రైతులు అనేక ఇబ్బంపడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.



మోటార్లు ఎత్తుకెళ్లారు..

- పెద్ద నర్సింలు, రైతు

ఎత్తిపోతల పథకం భవనంలో ఉన్న మోటార్లను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఇటువైపు అధికారులు కూడా కన్నెత్తి చూడటం లేదు. ఈప్రాంత రైతులకు సాగునీరు అందక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. అధికారులు తొందరగా పనులు ప్రారంభించాలి.

తాళ్లరాంపూర్‌లో

ఇసుక డంప్‌ల సీజ్

ఏర్గట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో అక్రమంగా నిలువ చేసిన రెండు ట్రాక్టర్ల ఇసుక డంప్‌లను శుక్రవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మండల పరిధి గ్రామాల్లో ఎక్కడా కూడా ఇసుక తీసుకునేందుకు అనుమతులు లేవని, అక్రమంగా ఇసుక తోడటం, ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల తహసీల్దార్ శ్రీలత తెలిపారు.



రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుక

భూ సమస్య తీర్చాలని

సెల్ టవర్ ఎక్కిన రైతు

ఇందల్వాయి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో తేలు నడిపిసాయిలు అనే రైతు తన భూ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం గ్రామంలోని సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. ముగ్గురు అన్నదమ్ములకు చెందిన నాలుగు ఎకరాల భూమిలో తన పేరు మీద గుంట భూమి కూడా లేదని, తన అన్న ఒక్కడే రెండు ఎకరాలు పట్టా చేసుకోవడమే కాకుండా తనపై దాడి చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పట్టా చేసి ఇవ్వకుంటే టవర్‌పై నుంచి దూకి చనిపోతానని అన్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఘటన స్థలానికి వెళ్లి సాయిలుతో ఫోన్‌లో మాట్లాడి సముదాయించారు. ఎస్సై మనోజ్‌కుమార్ సాయిలుకు హామీ ఇవ్వడంతో అతని హామీ మేరకు టవర్ దిగారు. అనంతరం ఎస్సై బాధితున్ని తహశీల్దార్ వెంకట్రావు వద్దకు తీసుకెళ్లి తన సమస్యను వివరించారు. సరైన ఆధారాలు ధృవపత్రాలు తీసుకువస్తే న్యాయం జరిగేలా చూస్తానని ఎంఆర్‌వో వెంకట్‌రావు బాధితుడికి తెలిపారు.



సెల్ టవర్ ఎక్కి నిరసన తెలుపుతున్న రైతు

ప్రధాన రహదారిపై పొంచి ఉన్న ప్రమాదం

- బోధన్- నిజామాబాద్ రహదారిపై భారీ గుంతలు
- నిత్యం రోడ్డు ప్రమాదాలతో గాయాలపాలవుతున్న ప్రజలు
- పట్టించుకోని రోడ్లు భవనాల శాఖ

ఎడపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై ప్రమాదం పొంచి ఉంది. ప్రాణాలు పోయేలా గుంతలు ఏర్పడ్డాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. వాహనాలు తరుచూ గుంతల్లో కూరుకుపోయి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రివేళ గుంతలు తెలియక వేగంతో వాహనాలు గుంతల్లో పడి నిత్యం ప్రయాణీకుల కాళ్లు, చేతులు విరుగుతున్నాయి. బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై అలీసాగర్ ఎత్తిపోతల పథకం వద్ద భారీగుంతలు ఏర్పడ్డ రోడ్లు భవనాల శాఖ కనీసం స్పందించడం లేదు. రోడ్లు భవనాలశాఖ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎడపల్లి నుంచి జానకంపేట వరకు ప్రయాణం నరకప్రాయంగా మారింది. కార్లు, ఇతర వాహనాలపై వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏ గుంత ఎక్కడ ఉందో ఎక్కడ వాహనం కూరుకపోయి రోడ్లపై పల్టీలు కొట్టాల్సి వస్తుందో అర్థం కావడం లేదు. బోధన్-నిజామాబాద్ రహదారి జాతీయ రహ దారిగా మారడంతో రోడ్లు భవనాల శాఖవారిని అడిగితే ఇది మాపరిధి కాదని హైవే అథారిటీ వాళ్ల పరిధి అని చెబుతున్నారు. ఇరుశాఖల మధ్య అవగాహన లేక ఈ రహదారిని గాలికి వదిలివేశారు. రోడ్లు భవనాలశాఖ అధికారులు కనీసం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడం లేదు. ఎడపల్లి నుంచి నెహ్రూనగర్ వరకు అడుగడుగునా సుమారు 30పైనే గుంతలు ఉండడం రోడ్డు దుస్థితిని చెప్పకనే చెబుతుంది. భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణీకులే రోడ్లపైన గుంతల వద్ద ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. ఆ గుంతల్లోకి వాహనాలు వెళ్లకుండా అప్రమత్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న రోడ్లు భవనాలశాఖ అధికారులు జానకంపేట గ్రామ శివారులో ఉన్న అలీసాగర్ ఎత్తిపోతల పథకం వద్ద రహదారిని కనీసం మరమ్మత్తులు చేయడం లేదు. రోడ్లు భవనాల శాఖ అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.



జానకంపేట శివారులో గల బోధన్-నిజామాబాద్ రహదారిపై ఉన్న గుంతలు

వాహనాలు నడపాలంటే భయం వేస్తుంది

- కంజర్ ప్రదీప్ కుమార్, వాహనదారుడు



ఎడపల్లి నుంచి నిజామాబాద్ వరకు వాహనాలు నడపాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారీ గుంతలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వర్షపు నీరు నిలిచినప్పుడు గుంత ఏదో తెలియక వాహనదారులు గుంతల్లో పడి కాళ్లు, చేతులు విరగ్గొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి.



గ్రంథాలయ శాఖ చైర్మన్‌ను సన్మానిస్తున్న బీబీపేట నాయకులు

గ్రంథాలయశాఖ చైర్మన్‌ను సన్మానించిన బీబీపేట మండల నాయకులు

దోమకొండ, (బీబీపేట) అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా గ్రంథాలయశాఖ చైర్మన్‌గా నూతనంగా నియామకమైన మద్ది చంద్రకాంత్‌రెడ్డిని బీబీపేట మండల నాయకులు బిక్కనూర్ మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీబీపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్‌రెడ్డి, జనగామ గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారుల స్థలాల పరిశీలన

దోమకొండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులకు సంబంధించి శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఫీల్డ్ విజిట్ చేసి పరిశీలించారు. దరఖాస్తులకు సంబంధించిన స్థలాలకు రోడ్డు సౌకార్యం తదితర వసతులను పరిశీలించారు. ఈ నెల చివరి వరకు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సంజయ్ రావ్, గిర్దావార్ మహేందర్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీనివాస్ ఉన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

దోమకొండ,(బీబీపేట) అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీబీపేట మండల కేంద్రంలోని కేజీబీవీలో శుక్రవారం కళాబృందం పోలీసులు విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, షీటీం, చైల్డ్ మ్యారేజెస్, సైబర్ క్రైమ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసు అధికారి రాజేందర్ మాట్లాడుతూ మూడ నమ్మకాలు, రోడ్డు భద్రత, బాల్య వివాహాలు, డ్రగ్స్, మత్తు పదార్థాలపై తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నంబర్ 1930, అత్యవసర సమయంలో 100, 108, 1930, 181లకు కాల్ చేయాలని సూచించారు. షీటీం 87126 86094 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ప్రభాకర్, సాయిలు, పాఠశాల ప్రిన్సిపాల్, మంగ, శ్రీనివాస్, పీఈటీ వీణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం విక్రయించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

దోమకొండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన వరిధాన్యం పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మండల వ్యవసాయాధికారిణి మణిదీపిక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈవోలతో కలసి రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పీఎం కిసాన్, రైతు రుణామాఫీ పథకాలకు రైతులకు వివరించారు. రైతులు పంటల సాగులో తీసుకోవాలసిన విషయాలపై దోమకొండ క్లస్టర్ ఏఈవో క్రిష్ణారెడ్డి, అంబారీపేట క్లస్టర్ ఏఈవో మాన్యూష రైతు వేదికల్లో అందుబాటులో ఉంటారని వారి సలహాలు, సూచనలు పొంది పాటించాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గ్రామాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

● మండల ప్రత్యేక అధికారి సతీష్‌యాదవ్

దోమకొండ, (బీబీపేట) అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీబీపేట మండలంలోని యాడారం, బీబీపేట గ్రామాల్లో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ పర్యటించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. పలు కాలనీల్లో ఆరోగ్య సిబ్బందితో కలసి పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్, తహసల్దార్ సత్యనారాయణ, యాడారం పంచాయతీ కార్యదర్శి అఖిల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దోమకొండ వ్యవసాయాధికారిగా మణిదీపిక



దోమకొండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దోమకొండ మండల వ్యవసాయాధికారిగా శుక్రవారం మణిదీపిక బాధ్యతలు చేపట్టారు. కామారెడ్డి జిల్లాలో వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేసింది. ఇందులో భాగంగానే దోమకొండ వ్యవసాయాధికారిగా మణిదీపిక బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ దోమకొండ మండలంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అందుబాటులో ఉంటూ సేవలు అందజేస్తానని తెలిపారు. మండలంలో వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు క్రిష్ణారెడ్డి, మాన్యూష పాల్గొన్నారు.

అండర్ -17 క్రికెట్ పోటీలకు ఆహ్వానం

దోమకొండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దోమకొండలో అండర్ 17 బాల, బాలికలకు క్రికెట్ సెలక్షన్ ఆదివారం 20న స్కూల్ ఫెడరేషన్, దోమకొండ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కోట సీనియర్ మేనేజర్ బాబ్జీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచుకునే వారు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా దోమకొండ ఆనంద్ భవన్‌లో కామారెడ్డి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి సెలక్షన్ నిర్వహించడం జరుగుతుందని పేర్లు నమోదు చేసుకునేందుకు రామక్రిష్ణా 98490 46116, గణేష్‌యాదవ్ 94931 43378 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇంటి హక్కు పత్రాల పంపిణీ

బాన్సువాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన 40 మంది డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇంటి హక్కు పత్రాలను వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి పంపిణీ చేశారు. పేద బడుగు, బలహీన వర్గాల కుటుంబాల కోసం డబుల్ బెడ్ రూమ్‌ను మంజూరు చేశామన్నారు. వారి ఇంటి వారు హక్కు కాబట్టి ఇంటి హక్కు పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేయడం, ప్రతిఒక్కరూ తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బీర్కూర్ తహసీల్దార్ లత, బోయిని శంకర్, బీర్కూర్ మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు, మియాపూర్, శశి, యామ రాములు, కొరిమే రఘు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలని వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. మండలంలోని



లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ సలహాదారు పోచారం, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజు

బోర్లం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించిందని రైతులు పండించిన ప్రతీ గింజను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సంగ్రామ్ నాయక్, నార్ల సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పోచారంను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు



పోచారంను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

బాన్సువాడటౌన్, అక్టోబరు (ఆంధ్రజ్యోతి) 18 : మాజీ స్పీకర్, రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్‌లను శుక్రవారం టీఎన్జీవోస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ నాయకులు ఎమ్మెల్యే పోచారంను, చైర్మెన్ కాసులను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కోశాధికారి దేవరాజు, సంతోష్‌కుమార్, బాన్సువాడ శాఖ అధ్యక్షుడు తుల శ్రీనివాస్, కార్యదర్శి అజీమొద్దీన్, రజాక్, ఉపాధ్యక్షులు రవి, సుభాష్ , కార్యవర్గ సభ్యులున్నారు.

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న రామారెడ్డి

రామారెడ్డి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇస్సన్నపల్లి గ్రామాల మధ్య వెలసిన శ్రీ కాలభైరవాలయంలో శుక్రవారం పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లం దామోదర్‌రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుషాల్, జనరల్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రానికి పాదయాత్ర నిర్వహించారు. అదేవిధంగా రామారెడ్డి రథాల గ్రైన్ చౌరస్తా వద్ద శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయాలకు మొక్కి రథాలకు దండం పెట్టారు. అనంతరం పాదయాత్ర శ్రీ కాలభైరవ స్వామి ఆలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అసోసియేట్ అధ్యక్షుడు బాలకిషన్, మండల శాఖ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి అనిల్, రాష్ట్ర సహ అధ్యక్షులు సతీష్, వివిధ జిల్లాల అధ్యక్షులు, మండల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎల్లారెడ్డి మార్కెట్ యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రామ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆవరణలో పోసిన ధాన్యం కుప్పలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అధికారులకు సూచించారని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అదేవిధంగా తడిసిన ధాన్యానికి అదనంగా తరుగు లేకుండా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కృషి వల్ల నియోజకవర్గంలో ఉన్న రైతులు అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సామేల్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అజార్ ఖాద్రి, నాగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దకొడప్‌గల్, అక్టోబరు 18: మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడేను పురస్కరించుకుని మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని మురికికాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఇళ్లలో నీరు నిలువ ఉండకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఇళ్లలోని పాత పాత్రలతో పాటు డ్రమ్ములలో నీరు నిలువఉంచడం వలన దోమలు వ్యాప్తి చెంది రోగాలు వస్తాయని. నీరు నిల్వ ఉంచకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో నీరు నిలువ ఉన్న వాటిని పారబోయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందజేస్తున్న ఆహారం పోషకాలతో కూడిన విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో లక్ష్మికాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంగన్ వాడీ కార్యకర్త గోదావరి, ఆశ కార్యకర్త సంగీత తదితరులు పాల్గొన్నారు.

డోంగ్లి మండల వ్యవసాయ అధికారిగా శివకుమార్ బాధ్యతల స్వీకరణ

మద్నూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రెండేళ్ల క్రితం కొత్తగా ఏర్పడిన డోంగ్లి మండలానికి కొత్తగా మండల వ్యవసాయ అధికారిగా కె.శివకుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండల రైతు వేదికలో బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు చేసి మండల రైతులకు ఆధునిక వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని హామీ నిచ్చారు. మద్నూర్ మండల వ్యవసాయ అధికారిగా వి.రాజు కొనసాగనున్నారు. ఆయన కొన్నేళ్లుగా వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఇంతవరకు రైతులకు అందించిన సేవలను ఇద్దరం కలిసి అందివ్వడానికి సిద్ధంగా ఉంటాం. మద్నూర్, డోంగ్లి మండలాలకు ఇద్దరు మండల వ్యవసాయ అధికారులు ఉండటం వల్ల మండల రైతులకు మరింత సమాచారం, సలహాలు చేయడం వీలుగా ఉంటుందని మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు అన్నారు. రైతు పండించే పంటలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఏఈవోలను సంప్రదించాలని కోరారు.

బీసీ కులగణనను పూర్తిచేయాలి

తాడ్వాయి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ గ్రామాలలో చేపట్టే బీసీ కులగణను పకడ్బందీగా పూర్తిచేయాలని ఎంపీడీఓ సయ్యద్ సాజిద్ అలీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ సెక్రటరీలు,ఈజీఎస్ సిబ్బంది సమావేశం నిర్వహించారు. కులగణను ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల వివరాలను సేకరించాలని అన్నారు. త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సవితరెడ్డి, ఏపీఓ మల్లేష్, టెక్నికల్ అసిస్టెంట్ స్వామి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి

●డీఈ విజయసారథి



శెట్పల్లి సంగారెడ్డిలో పొలంబాటలో రైతులకు వివరిస్తున్న డీఈ

లింగంపేట, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ బోరుమోటర్ల వద్ద రైతులు కెపాసిటర్లు బిగించుకోవాలని డీఈ విజయ సారథి అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట మండలంలోని శెట్పల్లి సంగారెడ్డిలో పొలంబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. లూజు లైన్ ఉన్న, వంగిపోయిన పోల్స్ ఉన్న రైతులు నేరుగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫీజులు వేసుకోవద్దని లైన్‌మెన్‌కు సమాచారం ఇస్తే వాటిని అధికారులు బాగుచేస్తారని ఆయన తెలియజేశారు. రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎలాంటి రిపేర్లు ఫీజులు వేసుకోవడం చేయవద్దని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ మల్లేష్, ఏఈ హరీఫ్‌రావు, సబ్ ఇంజనీర్ అశోక్, లైన్‌మెన్ పండు, రాములు, షైమద్‌లు ఉన్నారు.

బీర్కూర్‌లో కానిస్టేబుల్ మృతి

బీర్కూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన సురేష్ (44) అనే కానిస్టేబుల్ శుక్రవారం మృతి చెందాడు. బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో సురేష్ రెండేళ్లుగా కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కొన్ని రోజులుగా సురేష్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఇదిలా ఉండగా శుక్రవారం సురేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సురేష్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

చికిత్స పొందుతూ ఒకరు..


తాడ్వాయి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన రాకేష్(22) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ 4న రాకేష్ పురుగుల మందు తాగి తన సోదిరి రజితకు వీడియో కాల్‌చేసి తెలిపారు. దీంతో ఆమె తన తండ్రి రాజయ్యకు సమాచారం చేరవేయగా ఆయన స్థానికులతో కలిసి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రాకేష్‌ను తరలించగా మెరుగైన వైద్యం కోసం వైద్యులు రిఫర్ చేశారు. దీంతో ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆసుపత్రి సిబ్బందిని బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

కామారెడ్డిటౌన్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని సమన్విత ఆసుపత్రిలో సిబ్బందిని బెదిరించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదుచేసినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు ఓ విలేకరితో పాటు మరో వ్యక్తి మద్యం మత్తులో ఆసుపత్రికి వచ్చి వైద్యుడు ఇట్టెం ప్రవీణ్‌కుమార్‌కి డబ్బులు ఇవ్వమని అడిగారని, ఒకవేళ డబ్బులు ఇవ్వకపోతే మీ ఆసుపత్రిపై కేసు నమోదు అయిందని ఆ విషయాన్ని పేపర్‌లో రాస్తానని విలేకరి బెదిరించినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని ఫర్నిచర్‌ను డ్యామేజ్ చేసి పనిచేస్తున్న సిబ్బందిని బెదిరించారని తెలిపారు. ఈ సంఘటనపై వైద్యుడు ఇట్టెం ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

మాదిగలకు అన్యాయం చేసిన వారికి పుట్టగతులుండవు

● ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మీ



బాన్సువాడలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ

బాన్సువాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మాది గలకు అన్యాయం చేసిన వారికి పుట్టగతులుండవని చరిత్ర చెబుతోందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మీ అన్నారు. శుక్రవారం బాన్సువాడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గరుగల్ల బాల్‌రాజ్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదిగలు తమ మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని గ్రహించి, 30 ఏళ్ల నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే దాని ఫలితాలు కేవలం నాలుగేళ్లలోనే ఎస్సీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. దీనిని జీర్ణించుకోలేని మాలలు 2004లో ఎస్సీ వర్గీకరణను కొట్టివేయించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిసెంబర్ 1వ తేదీ వరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, లేదంటే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈ నెల 28న కామారెడ్డి జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భంగా జిల్లాలోని మాదిగ, మాదిగ ఉపకులాలు తరలిరావాలని కోరారు.

పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు ఓటర్లుగా దరఖాస్తు చేసుకోండి

● తహసీల్దార్ ఎం.డి.ముజీబ్

మద్నూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పట్టభద్రుల, టీచర్స్ నియోజకవర్గాలకు శాసన మండలి సభ్యుల ఎన్నికల కోసం సంబంధించిన ఓటర్ల జాబితాను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఈ నియోజకవర్గాలకు సంబంధించి ఇప్పటికే ఉన్న సాధారణ ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులందరూ కూడా నిర్ణీత ఫారమ్‌లో తాజా దరఖాస్తులను సమర్పించాలి. పట్టభద్రుల ఫారం-18, టీచర్స్ ఎమ్మెల్సీ ఫారం-19 దరఖాస్తు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సెప్టెంబరు 30వ తేదీ నుంచి నవంబర్ 6 వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చన్నారు. సెప్టెంబరు 30 నుంచి జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో ప్రభుత్వ విద్యాలయాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను పబ్లిష్ చేయడం జరిగిందని అన్నారు. ఆఫ్‌లైన్ దరఖాస్తులు మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. పూర్తి వివరాలతో పాటు ఓటరు నమోదుకు ఈ వెబ్‌సైట్ చూడాలని కోరారు. http://www.ceotelangana.nic.in లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులు దాఖలు చేయవచ్చని పేర్కొన్నారు.

ఆక్యుప్రెషర్ చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



లయన్స్ క్లబ్‌లో కొనసాగుతున్న చికిత్స శిబిరం

బాన్సువాడటౌన్ , అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో కొనసాగుతున్న ఆక్యుప్రెషర్ మాగ్నెటిక్, వైబ్రేషన్ చికిత్స శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి కోరారు. ఈ నెల 20 వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు చికిత్సలు నిర్వహించేవారు అందుబాటులో ఉంటారని తెలిపారు.

జిల్లా స్థాయి చెస్ పోటీల్లో సత్తా చాటిన రిపుల్స్ విద్యార్థులు

బాన్సువాడటౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లాల చెస్ టోర్నమెంట్‌లో బాన్సువాడ, బిచ్కుంద రిపుల్స్ పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు. అండర్ - 14 విభాగంలో కె. సాయిదీక్షిత్ , ఎస్.మనోజ్ఞ, అండర్ - 17 విభాగంలో డి.గణేష్‌లు మెడల్స్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల యాజమాన్యం అనిల్‌కుమార్ పాటిల్, పీఈటీలు రంజిత్, బస్వరాజ్‌లు, ప్రధానోపాధ్యాయులు గోపి, నర్సింగ్‌రావు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన చైర్‌పర్సన్

కామారెడ్డిటౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని వడ్డెరకాలనీలో ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పరిశీలించారు. పాఠశాల చుట్టుపక్కల ఉన్న పిచ్చిమొక్కలను వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. స్కూల్‌లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటం లేకపోవడంతో వెంటనే తెప్పించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంఈవో ఎల్లయ్య, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నుంచి నాగరాపు ఎల్లయ్య సస్పెన్షన్

కామారెడ్డి టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సీపీఎం నుంచి నాగరాపు ఎల్లయ్యను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లాకార్యదర్శి వెంకట్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు సంవత్సరాలుగా ఎల్లయ్య ఎలాంటి కార్యక్రమాలకు అనారోగ్య పరిస్థితి వల్ల హాజరుకావడం లేదని తెలిపారు. కార్యక్రమాల్లో పాల్గొనకపోతే పార్టీ నుంచి తప్పిస్తామని గతంలో రెండుసార్లు నోటిసులు ఇచ్చామని ఏ విధమైన సమాదానం ఇవ్వలేదని అనారోగ్యంతో రాలేకపోయారని ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రస్తుతం పార్టీకి ద్రోహం చేసి ఇతర సంఘాలలో చేయడం సిగ్గుమాలిన చర్యఅని అన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

రాజంపేట, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని ఆర్గొండ, బస్వన్నపల్లి, కొండాపూర్, గుండారం గ్రామాలలో 18 కల్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కులను ప్రతి గ్రామానికి వెళ్లి ఇబ్బంది లేకుండా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్, ఎంపీడీఓ రాజేశం, ఎంపీఓ రఘురాం, అధికారులు, గ్రామాల అధ్యక్షులు విజయ్‌రెడ్డి, సాయిలు, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుల ఖాతాలో డబ్బుల జమ

కామారెడ్డిటౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పోలీసుస్టేషన్‌లో రిజిస్టర్ అయిన 16 సైబర్ క్రైమ్‌లలో సీజ్‌చేయబడిన రూ.1లక్ష 70 వేల 779లను మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు బాధితుల ఖాతాలో జమచేసినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్‌కు రెస్పాండ్ కావద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయొద్దని తెలిపారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

బీర్కూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ అనిల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలను, ఆవరణను పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండలంలో కొనసాగుతున్న ఎల్‌ఆర్‌ఎస్ ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - దేవర
దర్శన్ - సలార్
ప్రియా 35 - విశ్వం
ప్రియా 70 - విఠయన్

బాన్సువాడ

మహేశ్వరి - దేవర
వెంకటేశ్వర - మార్టిన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	160	200	220
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

